వెంకటగిరి హేండ్‌లూమ్ & సిల్కుహాల్
ట్రంకురోడ్డు — నెల్లూరు
★
పఖ్యాతిగాంచిన జరీ గ్యారంటీ
నేతచీరలు - సిల్కులు
ధరలు సరసము

కుష్ఠు ★ బొల్లి
గ్యారంటీ చికిత్స!
తూర్పుఆఫ్రికా-దక్షిణాఫ్రికా-ఇండియా-సిలోన్-బర్మా-సయాం-మలయా-సింగపూర్-ఫిజీ
మొదలగు దేశములలో ప్రఖ్యాతిగాంచి వాడబడుచున్నవి మా ఔషధరాజములే !!!

స్వరూపంలో సంపూర్ణమైన మార్పు.

కొత్తపల్లి.
అయ్యా. 23 మే 1944.

మీ చికిత్సావిధానం ఫలితంగా నా స్వరూపంలో సంపూర్ణమైన మార్పు వచ్చిందని తెలియపరచడానికి గర్విస్తున్నాను. మీ అత్యద్భుత కుష్ఠురోగనివారిణి నా వ్యాధిని పూర్తిగా కుదిర్చి, నాకు, నా కుటుంబానికి తిరిగి శాశ్వతానందమైన గూర్చినది. అందుకు నే నెల్లప్పుడు మీకు కృతజ్ఞుడనై వుంటాను. కుష్ఠువ్యాధి నిర్మూలనకు మీ ఔషధాలు అమోఘమైనవని నిరూపించడానికి నేనే నిదర్శనం. ఈ విషయంలో ఎవరికైన అనుమానం కలిగితే వారు, నాకు వ్రాసి నిజస్థితి తెలుసుకోవచ్చును.

అమలాపురం తాలూకా ఇట్లు,
తూ॥ గో॥ జిల్లా. (సం.) కె. భాస్కరరావు.

కేటలాగు ఉచితము.
రెడ్డి & కో.,
(రిజిస్టర్డ్)
H.O. గోపాలపురం (వయా) తణుకు, తూ. గోదావరిజిల్లా.
● బ్రాంచ్ ఆఫీసులు :— ●
బెజవాడ గాంధినగరం | వాల్తేరు R. S. పోస్టు | సికింద్రాబాద్ 3560, కింగ్స్‌వే | కటక్ బక్సీబజార్
నెల్లూరు సంతపేట | ఫజిల్‌నగర్ గోరక్‌పూర్ U. P.

మాధవదాసు చరిత్ర
తిరుమంత్ర హరికథ
*
రచయిత : బ్రహ్మశ్రీ నీలి వీరరాఘవదాసుగారు
*
అందమైన ముద్రణ. పరిశుభ్రమైన పాలవంటి కాగితం. వెల 14 అణాలే
కాపీలు తక్కువగున్నవి. వెనుక విచారపడకుడు.
*
వి. వి. నాయుడు & సన్సు
బుక్ సెల్లర్సు — పబ్లిషర్సు
ట్రంకురోడ్డు నెల్లూరు.

విటా - అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేత రక్తప్రదరము, బురుకాలు, బురుబద్ధము, నడుమునొప్పి, నిద్రలేకుండుట
బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.
వెల సీసా రు 2—8—0.
సి. ఆర్. గోపాల్ బ్రదర్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు.

# ★ ★ ★ పల్లెటూళ్ళు ★ ★ ★

## దర్శితాలూకా

ఈ తాలూకాకు గింజలు వసూళ్ళెవరో. వలావుంటెవరో ఆఫీసర్లు చెప్పగలరా?

• • •

దర్శి పర్మిట్లలోగూడా హిందూ ముస్లిం తత్వమా అనాల్!

దర్శి వస్లయి ఆఫీసరు కష్టపడి కొర్యర్లకోట ప్రాంతంలో 3, 4 వందల బస్తాల ధాన్యం వసూలు చేశారు పాపం. కానీ, వెంటబోయిన ఆఫీసరో....

—మనవాడు.

## కురిచేడు స్టోరు

కురిచేడుస్టోరులో లోగడ 80 శేర్ల మిరపప్పు 26 బస్తాంలు బస్తాకు 7 శేర్లున్నూ, పైగా 82 శేర్లది 13 శేర్లకు దిగింది. ఈ తరుగులంతా పందికొక్కులకన్నాళ్ళకే పోయినవని స్టోరు పాలకుల ఉవాచ.

—బస్తాలు.

## కనుపూరు బీదలగోడు

మా గ్రామానికి ఎంత బట్టకోటా వచ్చినా మాకు గోచిపాతకు గూడా దొరలేదు గదా! పైగా రైతులకు కర్రు ముక్కగాని, పారచిప్పగాని, బండి పట్టాలుగాని దొరక్కపోవడానికి సిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసర్ కారణం ఏంచెప్తారు. వచ్చినకోటా ఏమైందోస్వామి? బీదలు ఇండ్లు కట్టుకొనుటకు నాలుగు తాటిమానులడిగితే చెట్టు 1 కి రు 2-8-0 దాకా తెమ్మంటుంది గవర్నమెంటు ఏరోజుకారోజు పొట్టనింపుకోలేని బీదలు ఎక్కడ తెత్తు తేగలరండీ! ఆరేగ్రామ కరణం ఇటుకలసూలుకు చెరువుకట్టమీద మంచి పీచనిచ్చేచెట్ల నెన్నిటినో కొట్టితే పిచారించే నాథుడేలేడు. ఏనాదిపోలుగాడు ఎనిమిదితాటాకులు కొట్టితే జుల్మానా వేస్తారుగదా! ఇదేనాస్వామీ పిఱమైన ప్రజాప్రభుత్వం.

—రెడ్డియార్.

## మడనూరులో గ్రంథాలయం

ఒంగోలు తాలూకా మడనూరుగ్రామంలో నేను శ్రీ ఆంధ్రకేసరి గ్రంథాలయంను స్థాపించాము. పెద్దలుతోడ్పడి ఎక్కుగా సహాయముచేసి గ్రంథాలయమును అభివృద్ధి చేయవలసినదిగా ప్రార్థన.

—చిపుకుల సుబ్బరాయ శర్మ.

## ఊచపల్లి గ్రామకమిటీ సభ్యుడు

మా గ్రామకమిటీ సభ్యుడు మలిశెట్టి పెదరామయ్య రేషన్‌కార్డుల పంపకంలో కార్డు 1 కి 5 అణాలు తీసుకొని కార్డులు ఇచ్చినాడని ఫిర్కా నప్లయి ఆఫీసరు విచారణలో తేలింది. అతన్ని వెంటనే పూడబెరకమని గ్రామప్రజలు కలెక్టరుకు కాగితం మూలకంగా నివేదించారు.

—రేషన్‌కార్డు.

## పొత్తకమూరు ఆసుపత్రిలో మంత్రసాని లేదు

సంవత్సరమంది ఆసుపత్రిలో మంత్రసానిలేదు. నాలుగునెలలక్రింద ఒక ఆవిడ ఒక నెలరోజులు దర్శనమిచ్చింది. 30 గ్రామాలకు సంబంధించిన ఈ ఆసుపత్రిలో మంత్రసాని లేకపోవడం ఎంతగా వుంది. కాన్పులవిషయంలో చాలా ఇబ్బందిగా వున్నది. నెల్లూరుజిల్లా బోర్డువారు వెంటనే చర్య తీసుకోవలెను.

—బాధితురాలు.

## కందుకూరు ఉపాధ్యాయ సంఘం

కందుకూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం సమావేశమై, ఎయిడెడ్, పంచాయితీ మున్నగు పాఠశాలలన్నిటిని ప్రభుత్వంవారి ఏలుబడిలోనికి తీసుకొని ఒకేవిధమైన మేనేజిమెంటు క్రింద పనిచేయించ వలెననియు, ప్రాథమికోపాధ్యాయులకు ప్రస్తుతం యిస్తున్న వేతనములతో జీవితము గడుపుట దుర్భరమనియు, ఈ విషయంలో నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సమాఖ్యవారి తీర్మానముల ననుసరించుటకు యీ తాలూకాలోని ప్రాథమికోపాధ్యాయులందరు ఏకగ్రీవముగా అంగీకరించిరి.

—టి. వెంకటసుబ్బయ్య.

## సిద్ధాయపాలెం కాంగ్రెస్

సిద్ధాయపాలెం గ్రామకాంగ్రెస్‌ను ఏర్పాటుచేశారు. మందగిరి అమృతయ్య - అధ్యక్షుడు; నరికెమళ్ల సుబ్బరాయుడు - కార్యదర్శి.

—యం. ఆంజనేయులు.

## నాయుడుపేట పట్టణకాంగ్రెస్

శ్రీ ఆర్. అర్లప్ప, శ్రీ వి. వెంకట నరసయ్య గార్లు అధ్యక్ష కార్యదర్శులుగాగల పట్టణకాంగ్రెస్ సంఘం స్థాపించబడినది.

## ఉప్పలపాడు రేషన్‌గోల

మాగ్రామ రేషన్‌షాపు ఒక్కనికి రేషనాయిచ్చిన పాపానపోడు. గుర్తువంచకం గూడ చాలా ఘోరంగా వుంది. ఆహారకమిటీ అధ్యక్షుని మౌన ప్రతాపానికి కారణం ఏమయా? అధికార్లు శ్రద్ధవహించి మాగోల తగ్గించాలి.

—పీడితుడు.

## కోడూరులో హరిజనుల దేవాలయప్రవేశం

7 తేదీన శ్రీ రెక్కల పెదసింహాచలము, శ్రీ పసుపూరి సింహాచలముగార్ల అధ్యక్షమున కోడూరులో హరిజనుల దేవాలయప్రవేశం జరుపబడినది.

—చలం.

## ఆత్మకూరులో అంగడిసోదా

వెంకటసుబ్బయ్య అంగడి తనిఖీచేయగా 3 వెలెం 2 అరలర్థీల లెక్కలకు అదనంగా వుండిన నూలుకు సాక్షులను విచారించక నామకార్థం 3 నెలలు నూలులైసెన్సు సస్పెండుచేశారు గుర్తుంమూటలేసువిషయంలో గూడ యింతవరకు సాక్షులను విచారించక ముద్దాయికి అనుకూలంగా కేసులు నడుపుచున్నారు జిల్లాకలెక్టరుగారు యీవిషయంలో శ్రద్ధ తీసుకోవాలి.

—గూఢచారి.

• • •

అనంతసాగరం చెయ్యేరుకట్టలోగల పట్టాభూములు మునకకు పిస్తువిధించుటమగార్పు శ్రీ రెవిన్యూ మంత్రిగారికి పానెరెడ్డిపాలెం వచ్చినప్పుడు అర్జీ ఇవ్వగా న్యాయము కలుగజేయుదునని, మునకపట్టా భూములకు సిస్తులేకుండా చేయుదునని వాగ్దానము చేశారు.

• • •

చేజర్ల గ్రామకమిటీపాలన చాలా అధ్వాన్నంగా వుంది. పేదలు కూడు, గుడ్డకు బాధపడుచున్నారు. వెంటనే అధికార్లు విచారించి మంచికమిటీని వియమించాలి.

—బాధితుడు.

## కొచ్చర్లకోట పంచాయిత్

గ్రామ పంచాయితీబోర్డుకు శ్రీ యం. ఆంజనేయులుగారిని అధ్యక్షునిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

• • •

రెండు మాసములనుంచి ఈ గ్రామానికి వచ్చు యినుము, గుడ్డవగైరా కోటాలను కమిటీసభ్యులు రంపుకుంటలో రహస్యమేమిటో?

—ఆ పూరివాడు.

## రేటూల చీకటిబజారు

కొన్నిదినాలనుండి మా వూళ్ళో గుడ్డల చీకటిబజారు విపరీతంగా సాగిపోతున్నది గ్రామకమిటీ అధ్యక్షుడు, సభ్యులు హరాహూషార్.

• • •

పెద్దపేట 'మనియాక్' కూడ నలుపందల రూపాయలను ఎగురవేసి మింగుతుంది. ఐదా ఐదా రెడ్డియార్లే తలలాయపోతారు సుమా! ఎర్రబుట్టలంటే తప్పదేమో లేండి.

—పిశాచుడు.

## వెలిగండ్ల బట్టకోటా

మాగ్రామ మిల్లుబట్టలకోటా మూడు మాసాల నుండి ఏమవుతుందో ఎవరైనా చెప్పగలరా?

—గ్రామవాసి.

## వార్తావళి

బెంగాల్‌లో వచ్చే ఆదివారం లోపుగా 93 వ సెక్షను పరిపాలన అమలులోనికి రావచ్చునని తెలుస్తూంది ప్రాంతీయ మంత్రివర్గాలు కూడా త్వరలో ఏర్పడతాయట.

* * *

భారతప్రభుత్వంవారు ఈ నెల ఆఖరులోగా పప్పులపై కంట్రోలు విధానాన్ని తొలగించడానికి ఉత్తరువులు జారీచేయబోతున్నారని తెలుస్తూంది.

చెన్నరాష్ట్రంలో నిర్మాణకార్యక్రమం కొనసాగించబడున్ను, గ్రామ పునర్నిర్మాణాన్ని సాగించుటకున్ను మద్రాసుప్రభుత్వంవారు మధుర జిల్లాబోర్డు మాజీఅధ్యక్షులు శ్రీ. వెంకటరంగయ్యగారిని ప్రత్యేకోద్యోగిగా నియమిస్తారని తెలుస్తూంది.

ఆసియా దూరప్రాచ్య ఆర్థికసంఘ కార్యవర్గ కార్యదర్శిగా డాక్టర్ పి యస్. లోకనాథంగారిని మిత్ర రాజ్యసమితి నియమించింది.

టెక్నికల్ విద్యను అభివృద్ధి పరచుటకుగాను కేంద్రప్రభుత్వంవారు అఖిలభారత టెక్నికల్ విద్యా కౌన్సిలును ఏర్పాటుచేశారు.

పాకిస్థాన్ ఆధినివేశ ప్రభుత్వసంస్థాపన జరిగిన తర్వాత పాకిస్థానులో తిరువాన్కూరు ప్రతినిధిని నియమించేలా తిరువాన్కూర్ దివాన్‌కూ—జిన్నాకూ మధ్య ఒడంబడిక కుదిరింది. ప్రతినిధిగా అబ్దుల్ కరీం సాహెబ్‌ను నియమించారట.

మధ్యరాష్ట్రంలోని కాంనానిమర్ జిల్లాలో భారత దేశపు మొట్టమొదటి న్యూస్ ప్రింట్ కార్ఖానా 15,00000 రూపాయల పెట్టుబడితో స్థాపిస్తారట. పద్ధతులు నేర్చుకొని రావడానికి కొంతమందిని కెనడాకుకూడా పంపుతున్నారు.

హిందూమత ధర్మాదాయబోర్డు ఉద్యోగుల్ని రాష్ట్రీయం చెయ్యడానికి - అంటే (రాష్ట్రంలోని ఏస్థలానికైనా బదిలీచెయ్యవచ్చు.) మద్రాసుప్రభుత్వంవారు యీసారి శాసనసభలో చర్చిస్తారట.

భారతయూనియన్‌కు క్రొత్త జాతీయపతాకను నిర్ణయించడానికి డాక్టర్ రాజేంద్రబాబు ఒక ప్రత్యేక కమిటీ నియమించబోతున్నారట.

ప్రస్తుత కేంద్రశాసనసభ రద్దుకావడానికి, దాని స్థానే ప్రజాపరిషత్తు శాసనసభ హోదానుపొంది పని చెయ్యడానికి బ్రిటిష్‌పార్లమెంటు ప్రతిపాదన బిల్లు ముసాయిదాలో అవకాశం కల్పించబడిందట.

మద్యనిషేధ ప్రాంతాల్లో డెవలప్‌మెంట్ ఆఫీసర్లనూ ప్రొహిబిషన్ ఆఫీసర్లనూ ఎక్కువమందిని నియమించడానికి మద్రాసుప్రభుత్వ ఆర్థిక స్థాయి సంఘం నిశ్చయించింది.

ప్రభుత్వకళాశాలల్లో విద్యార్థుల జీతం ఎక్కువ చేశారు. వచ్చే ఆదాయమంతా బీదవిద్యార్థుల స్కాలర్‌షిప్పులకు వినియోగించబడుతుందట.

గుడ్డలపై కంట్రోలు తొలగించడానికి వీల్లేదంటూ మద్రాసుప్రభుత్వం యీ మధ్య యిండియా ప్రభుత్వానికి తెలియపరచింది.

తమిళనాడుకాంగ్రెస్ కామరాజనాడార్ అధ్యక్షతన సమావేశమై యీసారి మునిసిపల్ ఎన్నికల్లో అధికారరీత్యా కాంగ్రెస్ అభ్యర్థుల్ని నిలబెట్టాలని తీర్మానించారట.

భారతప్రభుత్వం కొబ్బరినూనె, కొబ్బరి పిండి ధరలు, రవాణాలమీద కంట్రోలు తీసివెయ్యడానికి నిశ్చయించినట్టు గెజెట్ ప్రకటన.

నూతన రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరిగి కేంద్రశాసనసభ ఏర్పడేదాకా రాజ్యాంగ పరిషత్తు సర్వస్వతంత్ర శాసనసభగా వ్యవహరించగలదట.

## చిత్రజగత్తు

★

తెలుగుసినిమా తారల దబ్బుఆర్భాటం ఎక్కువై పోతూంది. ఒకటిన్నరచిత్రంలో నటించేటప్పటికే అమ్మాయిలందరు తారాపదాలకువెళ్ళి దిగిరామంటే దిగిరాం అని భీష్మించి కూర్చుంటున్నారు. చిత్రములు తీయాలన్న వ్యాధితో మొండికెత్తిన ప్రొడ్యూసర్లు తారల డిమాండుకు ఉలిక్కిపడి, సైకంటువారి జాబితాలుకూడా తెలియకుండా పరుగెత్తుతున్నారని లేటెస్ట్ వార్త. యిూకంటాన్ని కట్టాలని అగ్రిమెంటుమాత్రం తక్కువ వ్రాసి దబ్బంతా బ్లాక్ మార్కెట్టుగా యివ్వమంటున్నారట యీ తారామణులకు యీఆత్మాశ ఎందుకుకలిగిందో అర్థం కావటం లేదు. పోనీ ప్రొడ్యూసర్లకైనా తెలివి వస్తుందా అంటే 'పుల్లమ్మే- ఆ'ఎల్లమ్మే' కావాలో అని గేట్ పారాయుస్తూంటారు. తప్పెవరిదైనా తెలుగుసినిమా సంక్రమణానికి గుంటలా తయారైంది. ప్రొడ్యూసర్లు యింతనైనా మనసిరితారలకూ, గర్వాలపుతారలకూ నమస్కారం పెట్టి క్రొత్తవాళ్లను బుక్ చెయ్యండి లేకపోతే తెలుగు చిత్రాలు- హరోహరా!

మహానీ పిక్చర్సువారు' లక్ష్మమ్మను. భానుమతిని బుక్ చేసుకున్నారట. ఆమెకూ ఆమెభర్తకూ మధ్య పేచీవచ్చి తగవులాడుకునే టప్పటికి ప్రొడ్యూసర్లు తయారై మాంఠిని బుక్ చేసుకున్నారట

శారదావారి పల్నాటి యుద్ధం పిక్చరీకరణగా తయారై కూడుంది. అన్ని కళగండ్లే త్వరలో విడుదల చేస్తారట.

ఛత్రపతి పిక్చర్సువారి, బృందావన్. లేక- రాధిక చిత్రం నెప్ట్యూన్ స్టూడియోలో చాలా జోరుగా తయారు చేస్తున్నారట. సదాశివబ్రహ్మం డైరక్షన్. [illegible]. కోటిరత్నం. రఘురామయ్య నటిస్తున్నారు.

---

## నెల్లూరు ముచ్చట్లు

(కా ర వ)

### సన్మానము


సూతపురాణబ్రహ్మ నోముల అప్పారావుగారికి 12 తేది ఉదయం కోదండరామస్వామివారి దేవాలయంలో అభినందనసన్మానం జరిగింది. రు 812 లు కాన్కతో సత్కరించారు. రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత. వేమూరుగారు రు 300 లు యిచ్చారు-డోస్.

### ఐ. సి. యస్

వెనకటి ఐ. సి. యస్‌నే యిప్పుడు ఇండియా అడ్మినిస్ట్రేషను సర్వీస్ అని మార్చారు. ఈసర్వీసుకు నెల్లూరునుండి మాచవరం రామకృష్ణయ్యగారు (ఆముదాల్ల కృష్ణారావుగారల అల్లుడు) వెళ్లుతున్నారని తమకు తెలుసునా?

---

D. C. M. 78. B.




నాణ్యమైన, అధికమైన వరి, గోధుమ తదితర దినుసుల పంటలు.

మీభూమి మాగాణి అయినా లేక మెట్ట అయినా, ఇసుక లేక గులక కలిగినది అయినా దానికి తగినబలం చేకూరి, మా మూలుగా పండేది అధికం కావాలంటే తగినంత ఫాస్ఫేట్లు ఎరువులురూపకంగా అవసరము.

డి. సి. యమ్. సూపరు ఫాస్ ఫేట్లు అత్యుత్తమమైన ఎరువు, ముఖ్యంగా వరి, గోధుమ, టీ, కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, బంగాళాదుంపలు, పళ్లు, కూరగాయలు, జనప, జొన్న మొదలైన పంటభూములకు అమోఘమైనది.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డిసిఎమ్

సూపరు ఫాస్ఫేట్లు

సూపర్ ఫాస్ఫేట్ల ప్రయోజనాలు, వెలలు మొదలైన వివరాలకు :

డి. సి. ఎమ్. కెమికల్‌వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫుర్‌రోడ్డు, ఢిల్లీ.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandavari St. & 99 Thipparajuvari St., Nellore.